


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 161 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 22 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 161 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 22 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనుకబాటులో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ వ్యయం, పనిచేసిన కుటుంబాల సంఖ్య తగ్గాయని ఆరోపణ
- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శ

- మిగతా2లో



పెన్ పవర్ డెస్క్:టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల

- మిగతా2లో



## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు.. వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

- పిఠాపురంలో మరోసారి భగ్గుమన్న టీడీపీ-జనసేన వర్గపోరు
- ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో సీఎం ఫొటో లేకపోవడంపై వివాదం
- టీడీపీ నేత వర్మ, జనసేన నేత దొరబాబు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట
- క్రమశిక్షణ తప్పితే సహించేది లేదంటూ వర్మ ఘాటు హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఓ ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా2లో

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

### ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు
- ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవష) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు,

- మిగతా2లో

## గోర్ఖా సమస్యకు 6 నెలల్లో పరిష్కారం.. బీజేపీతోనే అది సాధ్యం

- దశాబ్దాల నాటి గోర్ఖా సమస్యకు పరిష్కారం చూపుతామన్న అమిత్ షా
- గోర్ఖా ప్రజల మనోభావాలను అర్థం చేసుకునే పార్టీ బీజేపీయేనని వ్యాఖ్య
- ఆరు నెలల్లోనే గోర్ఖాల ముఖంలో ఆనందాన్ని చూస్తారన్న అమిషా

- మిగతా2లో



## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి

- మిగతా2లో





## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్
- ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య
- విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఏమాత్రం ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని, ఒప్పందం కుదుర్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చర్చల నేపథ్యంలో, ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని

- మిగతా2లో



## చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది

- పెద్ద దస్తగిరి హత్య వెనుక వైసీపీ అగ్రనేతల హస్తం ఉందన్న పార్థసారథి
- దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలు ఎలా దొరికాయని ప్రశ్న
- వైసీపీ అనుమతులపై కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని, అది హత్యా రాజకీయాలకు అడ్డాగా మారిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనుక ఆ పార్టీ అగ్రనేతల హస్తం ఉందని మంత్రి ఆరోపించారు. చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ

- మిగతా2లో

## ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం



- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు

పెన్ పవర్ డెస్క్:అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమి ళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

**రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?**

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో

- మిగతా2లో



## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

- కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు తారుమారవుతాయన్న విజయ్
- విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయన్న విజయ్
- డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమన్న విజయ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని, కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు ఈ ఎన్నికల్లో తారుమారవుతాయని ప్రముఖ సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు

- మిగతా2లో

## కేరళలో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి

- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

పెన్ పవర్ డెస్క్:కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో సోమవారం జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రతి ఏటా మలయాళ నెల 'మేడం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన

- మిగతా2లో



# అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

- మొదటి పేజి తరువాయి
రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే

అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఎడిటర్ వ్యూ

### ఆకాశవాణి తొలి స్వరకర్త బాలాంత్రపు రజనీ కాంతరావు

సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయనతొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్ధరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది.

తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన "జయభేరి, వాయించు నగారా గీతం" మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్ధశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు.

1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు.ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు.

రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ద విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి.ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు.ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్,

కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి ,ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి,

నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

# గోర్కా సమస్యకు 6 నెలల్లో పరిష్కారం.. బీజేపీతోనే అది సాధ్యం

పశ్చిమ బెంగాల్‌లోని కుర్సియాంగ్‌లో జరిగిన ఎన్నికల సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ... గోర్కా వర్గ ప్రజలకు భారీ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే దశాబ్దాల కాలం నాటి గోర్కా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన స్పష్టం చేశారు.గోర్కా ప్రజల మనోభావాలను, వారి ఆందోళనలను అర్థం చేసుకోగల ఏకైక పార్టీ బీజేపీయేనని, మరే ఇతర పార్టీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన

ఆరు నెలల్లోనే గోర్కాల ముఖంలో ఆనందాన్ని చూస్తారని... వారు శాంతియుతంగా జీవించేలా పరిష్కారాన్ని గుర్తిస్తామని హామీ ఇచ్చారు.

అయితే, తన ప్రసంగంలో అమిత్ షా ఎక్కడా నేరుగా 'గోర్కాల్యాండ్' లేదా 'ప్రత్యేక రాష్ట్రం' అనే పదాలను వాడకపోవడం గమనార్హం. కేవలం 'సమస్య పరిష్కారం' అనే అంశంపైనే ఆయన దృష్టి సారించారు.

# ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి
అమెరికా సైన్యం అదనపు ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుంటుందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై దాడులు తిరిగి ప్రారంభించేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని, తాను ఆదేశిస్తే అదే జరుగుతుందని హెచ్చరించారు. తదుపరి చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణను కొనసాగిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, కాల్పుల విరమణ కొనసాగించాలనుకోవడం లేదని అన్నారు. తమకు అంత సమయం కూడా లేదని తెలిపారు. కాగా, కాల్పుల విరమణ నేడో, రేపో ముగియనుంది.

# ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- మొదటి పేజి తరువాయి
టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

- మొదటి పేజి తరువాయి
ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయని అన్నారు. ఎన్నికల్లో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని అన్నారు. తరం మారిందని, సంప్రదాయ ఓటింగ్ లెక్కలు ఇప్పుడు చిత్తు కానున్నాయని జోస్యం చెప్పారు.డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమని, స్టాలిన్ సర్ ఇంటికే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. బీజేపీకి చెందిన ఒక మంత్రి తనను నటుడు అంటున్నారని, నేను నటుడిని అన్న మాట వాస్తవమేనని, కానీ రాజకీయాల్లో మాత్రం నటుడిని కాదని అన్నారు. కానీ వీరు రాజకీయాల్లో నటులు అని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని చెప్పి బీజేపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఒక్కడిని ఓడించడం కోసం అందరూ ఏకమయ్యారని వ్యాఖ్యానించారు.

# పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు.. వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

- మొదటి పేజి తరువాయి
ఫొటో లేకపోవడం తీవ్ర వివాదానికి, తోపులాటకు దారితీసింది. మంగళవారం పిఠాపురంలో ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీఎస్ఎన్ వర్మ గమనించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో సీఎం ఫొటో పెట్టకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనేనని ఆయన జనసేన నాయకులను, అధికారులను నిలదీశారు.ఈ క్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబుతో వర్మకు వాగ్వాదం జరిగింది. ఇంతలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కల్పించుకుని వర్మపైకి దూసుకెళ్లడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాల కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు.అనంతరం వర్మ మాట్లాడుతూ, దొరబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "జనసేన, టీడీపీ ఒకే కుటుంబం. కానీ, వైసీపీ నుంచి వచ్చిన వారు ఇక్కడ పెత్తనం చెలాయిస్తే ఎలా? క్రమశిక్షణ తప్పితే తోలు తీస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తామంతా

కష్టపడితే, గెలిపించిన టీడీపీ నాయకులపైనే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అవమానం జరిగితే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన పిఠాపురంలో కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపాన్ని మరోసారి బహిర్గతం చేసింది.

# కేరళలో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి

- మొదటి పేజి తరువాయి
చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది.ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

- మొదటి పేజి తరువాయి
సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు.జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు.

నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి తెలియకుండా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. తనను ఎవరూ తొలగించలేదని, తనంతట తానే రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు ఇందిరాగాంధీ, కాంగ్రెస్ సహా అందరూ నాదెండ్లకు మద్దతుగా నిలిచారని వెల్లడించారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో అని విమర్శించారు.

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

- మొదటి పేజి తరువాయి
సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

"సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**తమిళనాడుకు గత వైభవమేదీ?**

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

**ఇప్పుడు ఏపీని చూడండి**

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

# చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది

- మొదటి పేజి తరువాయి
నేతలకు అలవాటుగా మారిందని అన్నారు.హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలు ఎలా దొరికాయని ఆయన ప్రశ్నించారు. దస్తగిరి కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి, రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆస్తుల గొడవల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు కారకులైన నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకాలు ఆడుతోందని, అధికారం

కోసం ఆ పార్టీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. వైసీపీకి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని అన్నారు. జగన్ అండ్ కో పాపాలను ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ అనుమతులపై కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

# చింతూరులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**చింతూరు, పన్ పవర్, ఏప్రిల్ 22:** పోలవరం జిల్లాలోని చింతూరులో ఐటిడిఏ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం బుధవారం నిర్వహించబడనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా చింతూరు డివిజన్ పరిధిలోని ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యలు, వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చు. సంబంధిత శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై, వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ప్రాజెక్ట్ అధికారి విజ్ఞప్తి చేశారు.



పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## గిరిజన గ్రామాలలో తీవ్రమైన మంచినీటి సమస్య



### త్రాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య

**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 21.** మంచినీటి సమస్యతో గిరిజన గ్రామాలలోని ప్రజలు అల్లాడిపోతున్నారని తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య అధికారులను కోరారు.మండల పరిషత్ నిధులు మంజూరు చేసి గిరిజన గ్రామాల్లో దాహార్తిని తీర్చాలని ఎంపీడీవో ఆశీర్వాదం కి సిపిఎం పార్టీ ఎంపీటీసీ లు దరఖాస్తును అందించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మా ఎంపీటీసీ పరిధిలో తీవ్రమంచినీటి సమస్య ఉందని అన్నారు.రేగులపాడు, పెద్దార్కురు,చూచిరేవుల గూడెం పంచాయితీ పరిధిలోని గ్రామాలలో త్రాగునీరు లేక అల్లాడిపోతున్నారని,ఒకవైపు ఎండలు మండిపోతున్నాయని అన్నారు.తాగునీరు కోసం మహిళలు బిందెలతో మోసుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే సమస్య పరిష్కరించాలని ఎండిఓను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కారం జయసుధ,ధర్మల అమ్మాజీ,జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు,పాయం సీతారామయ్య,మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ, తాళ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకుఎస్.డి.సి.సమాదానం చెప్పాలి.





-మండలతహసీల్దార్,సరస్వతి,రెవిన్యూ సిబ్బంది.

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.21** వడ్డిగూడెంపంచాయతీ కార్యాలయంవద్ద మంగళ వారంతహసీల్దార్,సరస్వతి,ఆద్వర్యంలోగ్రామసభ నిర్వహించడంజరిగింది.ఈసందర్భంగా తహసీల్దార్, సరస్వతి,మాట్లాడుతూ నిర్వాసితులకు మూడు ఆప్షన్లో,ఉన్నాయని,వాటిలో ఏదో ఒకటి ఎంచుకో వాలని,నిర్వాసితులనుకోరారు.1.ఆప్షన్ ఒకటి ప్రభుత్వమే ఇంటి స్థలంలో గృహము కట్టి ఇచ్చేది. 2.రెండోవది.ప్రభుత్వం భూమి ఇస్తే నిర్వాసితుడు గృహము కట్టుకునేది,3.మూడవది ఇవి ఏమీ అక్క ర్లేదు,నగదుఇస్తేఎక్కడైనా గృహము కట్టుకునేటట్టుఈ మూడు ఆప్షన్లు,నిర్వాసి తులకు తెలియజేశారు.ఈ గ్రామసభలో స్థానిక నిర్వాసితులుమాట్లాడుతూ మాకు ముందు గా ఇంటిస్థలాలు ఎక్కడఇచ్చేది అనేది,నిర్ధారణ కాలేదు.అది నిర్ధారణ చేసిన తర్వాత ఆప్షన్,ఎంచుకుం టాముఅనితెలిపారు.మావి. ఆర్.పురం, వడ్డిగూడెం,గ్రా మాల్లో చాలామందికి స్ట్రక్చర్, వెలివేషన్,నగదుపడలేదు. నగదు పడనివారికి నగదు పడే విధంగా చేయాలని, కోరారు.అలాగే స్ట్రక్చర్ వెలివేషన్,పత్రాల మీద పెన్నుతో రాసి ఉన్నాయని,కొట్టి వేతలు ఉన్నాయని,దీనికారణంగా స్ట్రక్చర్,వ్యాలీ,వేసిన కొంత మందికునగదు ఆగిపోయింద ని, కొంతమందికి నిర్వాసితులకుతగ్గించి,ఇస్తామని,తగించి,ఇస్తామని,చెబుతున్నారని,పెన్నుతోరాసింది.అధికారులే కదా?నిర్వాసితులు వెళ్లి, రాయడం,కొట్టివేతలు,అనేవి చేయలేదు.సంబందిత అధి కారులు అయిన ఎస్.డి.సి.వి ఆర్.పురం వాళ్ళు దొంగలు అని,అంటున్నారు.ఈసమస్య పైమాకు ఎస్టిసి సమాధానం చెప్పాలని,గ్రామస్తులు డిమాం డ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా భూములు,గృహాలు,అన్ని సర్వంత్యాగం చేసి,సర్వం కోల్పోతున్న నిర్వాసితులను,దొంగలు అని అనటం ఎంతవరకు సమంజసం, అనిగ్రామస్తులు ఆవేదనవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం, నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలల్లో బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం...

**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 21**:అడ్డతీగల మండల గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి, వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు. 6, 8, మరియు 9వ తరగతులలో ఇంగ్లీష్ మీడియం బోధన కోసం ప్రస్తుతం ఆయా తరగతులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. మొత్తం 14 ఖాళీలు ఉండగా, అందులో 6వ తరగతిలో 11 సీట్లు, 8వ తరగతిలో ఒక సీటు మరియు 9వ తరగతిలో 2 సీట్లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. కేవలం ఎస్టీ కేటగిరీకి చెందిన బాలురు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1,00,000/- లోపు ఉండాలి అని తెలిపారు.

ఈ పాఠశాల విశిష్ట సౌకర్యాలకు నిలయంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ పీఎం – శ్రీ పథకానికి ఎంపికైన ఈ పాఠశాలలో, నాణ్యమైన విద్యాబోధనతో పాటు, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉంది అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, విశాలమైన లైబ్రరీ మరియు పి.డి, పి.ఇ.టి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అని తెలిపారు.

ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు కోసం ఫోటో, ఆధార్ కార్డు మరియు కుల ధృవీకరణ పత్రాలతో నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 23, 2026 నుండి ప్రారంభమై, మే 25, 2026 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఇతర పూర్తి వివరాల కోసం పాఠశాల ప్రతినిధులను 9490957237 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు అని తెలిపారు.

# పునరావాస కాలనీల్లోనే రేషన్ బియ్యం అందించాలని గిరిజనుల వినతి

**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 21:** పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రభావిత నిర్వాసితులకు పునరావాస కాలనీల్లోనే రేషన్ బియ్యం అందించాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిని కోరారు. ఈ మేరకు మంగళవారం చింతూరులోని ఐటిడిఏ కార్యాలయంలో పి.ఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ, వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీ పరిధిలోని కల్తునూరు గ్రామ నిర్వాసితులకు ఎటపాక మండలం కన్నాయిగూడెంలో పునరావాస కాలనీ ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ ఇంకా రోడ్లు, మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించాల్సి ఉందని తెలిపారు. వరదల ఇబ్బందుల కారణంగా సుమారు 50 కుటుంబాలు ఏడాది క్రితమే ఆ కాలనీలోకి వెళ్లి నివసిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, రేషన్ బియ్యం పొందడానికి ప్రతి నెల ఈకేవైసీ, బియ్యం కోసం సుమారు 170 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని, దీనికి ఒక్కొక్క కుటుంబం రూ.300 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పునరావాస కాలనీల్లోనే ఈకేవైసీ చేసి రేషన్ బియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, తక్షణమే ప్రత్యేక అధికారులను పునరావాస కాలనీల్లో నియమించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సీసం సురేష్, నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు



## పాలీసెట్--2026 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఏప్రిల్ 21:** ఈనెల 25 న నిర్వహించ నున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 నిర్వహణపై మంగళవారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, పాలిసెట్ 2026 ఎంట్రన్స్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

తూర్పు గోదావరి జిల్లా లో 15 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో రాజమహేంద్రవరం పరిధిలో 12 కేంద్రాలు, నిడదవోలు ప్రాంతంలో 3 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్ష 25 తేదీ శనివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు.పరీక్షల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాల రవాణా సమయంలో పూర్తి రక్షణ కల్పించడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటు, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్యం, త్రాగునీటి సౌకర్యాలు కల్పించడంపై మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలనన్నారు.

రాజ మహేంద్రవరం డా. బి.ఆర్.ఏ.జి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌ను పరీక్ష సమన్వయకర్తగా నియమించగా, పరీక్షల పర్యవేక్షణ కోసం జాయింట్ కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో టెక్నికల్ శాఖ ప్రిన్సిపాల్ ఆకుల మురళి, గురుకుల పాఠశాల ఏవో జయకుమార్, తహశీల్దార్లు పి. పాపారావు, బి.ఎన్. నాయక్, డిప్యూటీ తహశీల్దార్లు కే. చైతన్య, ఏ. కుమారి, సబ్ ఇన్స్పెక్టర్ కె. ప్రసాద్, మున్సిపల్ అధికారులు కె.ఆర్.ఎల్. రెడ్డి, కే.ఎస్.ఎస్. కుమార్, డిపిటివో అధికారి కే.కే. దొర, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## టీ వీ నారాయణ కు ఆంధ్రా యూనివర్సిటీ విశిష్ట పూర్వ విద్యార్థి పురస్కారం...



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 21:** ఆంధ్రా యూనివర్సిటీ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా టీ వీ నారాయణ ను విశిష్ట పూర్వ విద్యార్థి పురస్కారంతో సత్కరించారు.ఆంధ్రా యూనివర్సిటీలో బి. ఫార్మ్ 79-83,ఎం ఫార్మ్ 85-87లలో విద్యను అభ్యసించారు. ఆయన 35 సంవత్సరాలుగా ఫార్మసీ విద్యకు వృత్తి కి అనితర సేవలందించారు.ఎయిర్ పోర్టు వద్ద వికాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విజయ వంతంగా ఉన్నత విలువలతో నడుపుతున్నారు. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలలో డా.జి.సుమలతను దీర్ఘకాల ప్రిన్సిపల్ అవార్డ్, కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ బి.రమ్యను, విశిష్ట ఉపాధ్యాయునిగా కళాశాల పూర్వ విద్యార్థి కె. డానీ ని, ఉత్తమ పూర్వ విద్యార్థి పురస్కారాలతో సత్కరించారు.

వీరిని కళాశాల చైర్మన్ తన్నీరు చిన సుబ్బారావు,సెక్రటరీ టీ.భరత్ వికాస్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.మురళీధర్, వైస్ ప్రిన్సిపల్ పి.వాసుబాబు, మరియు అధ్యాపకులు అభినందించారు.

# ఎండపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం ఎండపల్లి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లోపలి గ్రామాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు సమీపంలోనే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. గంగవరం మండలంలో ఈ నెలలో 10 గ్రామాల్లో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎండపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగం వెంకటరెడ్డి, రేవుల అబ్బాయి రెడ్డి, కోటం బాపన్నదొర, డాక్టర్ షనాయ, జి.ఎన్.ఎం చిట్టి, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశా వర్కర్లు బాపనమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల పంచాయతీ' ఆశీలు' పాట వాయిదా. తేదీ నిర్ణయం..




**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 21:** ఈనెల 20వ తేదీన జరగవలసిన అడ్డతీగల పంచాయితీ ఆశీలు పాట వాయిదా వేయడం జరిగింది. దీనికి కారణం పాట దారులు హాజరు కాకపోవడం మరల ఈనెల 24 శుక్రవారం ఆసీలు పాట నిర్వహించడానికి నిర్ణయించినట్లు, అభివృద్ధి అధికారి కె. రాంబాబు తెలిపారు. పాటలో పాల్గొనేవారు ముందుగా నిర్ణయించినని,బంధనల ప్రకారమే జరుగుతుందని,ఈ విషయాన్ని గమనించవలసిందిగా అభివృద్ధి అధికారి తెలిపారు.

## అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మజ్జిగ పంపిణీ...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 21:** మంగళవారం వారపు సంతనం పురస్కరించుకుని, విపరీతంగా కాస్తున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని అడ్డతీగల సామూహిక ఆరోగ్య కేంద్రంలో వచ్చినటువంటి రోగులకు డాక్టర్ మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం వారపు సంత కు వచ్చే రోగులు ప్రతి ఒక్కరు తీవ్రమైన ఎండను దృష్టిలో పెట్టుకొని, తమ వెంట వాటర్ బాటిల్ కచ్చితంగా తెచ్చుకోవాలని, అదేవిధంగా గర్భిణీలు ఆసుపత్రికి వచ్చేటప్పుడు తమ వెంట వారి బంధువులను కూడా తోడు తెచ్చుకోవాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం 10 గంటలలోపే తమ పనులను పూర్తి చేసుకొని ప్రతి ఒక్కరూ ఇంటికి చేరాలని డాక్టర్ మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మ, ఆస్పత్రి సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు యూటిఎఫ్ కృషి అభినందనీయం: ఎస్సై వెంకయ్య






**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని గంగవరం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకయ్య పేర్కొన్నారు. యూటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మన ఊరి బడిని కాపాడుకుందాం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్రోల్మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరగుమ్మి, చెలకవీధి, లక్కొండ, పాత గంగవరం, రాజంపాలెం, ఆముదాలబంధ, చిన్న అడ్డపల్లి, పెద్ద అడ్డపల్లి, జడేరు, బర్రిమామిడి గ్రామాల్లో కార్యక్రమాలు కొనసాగాయి. పాత గంగవరం గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడిన ఎస్సై వెంకయ్య, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు, యూటిఎఫ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ఐదేళ్లు నిండిన ప్రతి చిన్నారిని సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ మాట్లాడుతూ, ఈ ఉద్యమానికి అధికారులు, విద్యాభిమానులు అందిస్తున్న సహకారం తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండల అధ్యక్షుడు కారం బుజ్జిదొర, గౌరవ అధ్యక్షుడు సిహెచ్ రాంబాబు దొర, సహాధ్యక్షురాలు రుక్మిణి దేవి, కోసు శ్రీనివాసరావు దొర, కోసూరి శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ వెంకటేశ్వరరావు, వంశీ ప్రియ, విజయకుమారి, చోడి కృష్ణ, కారం ప్రవీణ్ తదితరులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్రుని గద్దెలో పాత విగ్రహం స్థానంలో రాతి విగ్రహం ఏర్పాటు






**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 21:-** స్థానిక ఆంజనేయ స్వామి గుడిఎదురుగా ఉన్న శ్రీ వాసవి మాత వీరభద్ర గద్దెలో ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం శిథిలావస్థకు చేరడంతో ఆ పురాతన విగ్రహ స్థానంలో నూతన రాతి విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.
అమ్మవారి రాతి విగ్రహం ఏర్పాటుకు సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో శ్రీ వాసవి ఆర్యవైశ్య అమ్మ వారి ఆలయం అధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యం ( చిలక)కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం నుండి ఈనెల 26 వ తేది శనివారం వరకు అనగా విగ్రహ ప్రతిష్ట జరిగేంతవరకు ఆలయ అర్చకులు కుమార శర్మ వేద పండితులు కిట్టు శర్మ ఆధ్వర్యంలో అనునిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని ఆలయ కమిటీ తెలిపారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా ప్రతిష్ట చేస్తున్న అమ్మవారి రాతి విగ్రహాన్ని విగ్రహాన్ని స్థానిక శివాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా వీరభద్రుని గద్దె వరకు జై వాసవి జై జై వాసవి జై దుర్గ భవాని మాతాకీ జై అంటూ పలు నినాదాలు చేస్తూ ఆర్యవైశ్య సంఘ సభ్యులు అమ్మవారి విగ్రహాన్ని భారీ ఊరేగింపు గా తరలించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘ సభ్యులు వీరభద్రుడు గద్దె కమిటీ సభ్యులు మహిళా సంఘ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం భూమికి రైతుకు దీర్ఘకాలిక లాభాలు

**శిక్షణ తరగతులలో ఏ డి ఏ శ్రీనివాసరావు**





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 21:--** ప్రకృతి వ్యవసాయం భూమికి రైతులకు దీర్ఘకాలిక లాభాలు అనే అంశంపై పలువురు రైతులకు మండల కొత్తపల్లిలో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఏడిఏ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, సహజ వ్యవసాయం గురించి వ్యత్యాసం గూర్చి వివరించారు. యూరియా డి ఏ పి పొటాష్ ఎరువులలో పోషకాలు శాతం తక్కువ ఉంటుందని అదే పి ఎం డి ఎస్ విత్తనాలు వేయడంతో భూమికి అన్నిరకాల ముఖ్యస్థూల సూక్ష్మపోషకాలాన్ని సమపాళ్లలో అందుతాయని తర్వాత వేసుకునే పంటకు ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గు తుందని అలాగే కలుపు నివారణ పశుగ్రాసంగా ఉపయోగ పడుతుందని అందరూ కూడా ఈ పి ఎం డి ఎస్ విత్తనాలు వేసుకోవాలని ముఖ్యంగా చిన్న సన్న కారు రైతులు మరియు కౌలు రైతులు తప్పనిసరిగా తమపొలాలలో నవధాన్యాలు విత్తనాలు వేసు కోవాలని ప్రతిరైతు నవధాన్యాలు వేసుకునే విధంగా ఆర్ఎస్కే సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రాజేశ్వరి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎమ్ టీ యల్ బసవన్నగౌడ్,వి ఏ ఏ లు, ఎఫ్ ఎమ్ టీ లు, ఐ సి ఆర్ పి లు, ఐదుగురు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు ఐదుగురు కెమికల్ వ్యవసాయం చేసే రైతులు బిఆర్సి ఓనర్స్ పాల్గొన్నారు.

## డ్వాక్రా వివో ఏ లకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ




**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 21;** గ్రామీణ మహిళల సాధికార తకు డ్వాక్రా సంఘాలు పునాది వంటివని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డ్వాక్రా వివోఏలకు 5న్త్ర స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివో ఏలు గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి కీలక భూమిక పోషిస్తున్నారని, వారి పనితీరును మరింత సమర్థవంతంగా చేయడానికి ఈ ఫోన్లు ఉపయోగపడతాయని అన్నారు. నియోజకవర్గంలోని 374 ఫోన్లను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి అనుచూచిత జాతీయభ్యుదయ యోజన పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము,, సుంకవల్లి సాయి, నియోజకవర్గ కూటమి నాయకులు, వెలుగు ఏపీఎంలు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ మానవ హక్కుల కమిషన్‌లో ఖాళీల భర్తీకి హ్యూమన్ రైట్స్ వాచ్ విజ్ఞప్తి



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమిషన్‌లో ఖాళీగా ఉన్న చైర్‌పర్సన్ మరియు సభ్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలని హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ బాలు అక్కిసా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ, హోం శాఖ ప్రధాన కార్యదర్శికి ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు.
కమిషన్‌లో చాలా కాలంగా చైర్‌పర్సన్, సభ్యుల నియామకాలు లేకపోవడంతో 1993 మానవ హక్కుల రక్షణ చట్టం ప్రకారం నిర్వర్తించాల్సిన విధులు సక్రమంగా కొనసాగడం లేదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల అనేక కేసులు పెండింగ్‌లో ఉండి, బాధితులకు న్యాయం ఆలస్యం అవుతోందన్నారు. గతంలో భారత సుప్రీంకోర్టు కూడా మానవ హక్కుల కమిషన్‌లలో ఖాళీల భర్తీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమర్థవంతమైన కమిషన్ లేకపోవడం వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలకు గురైన పౌరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల చైర్‌పర్సన్, సభ్యుల నియామక ప్రక్రియను వెంటనే ప్రారంభించి, చట్టబద్ధంగా కమిషన్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను ఆయన విజ్ఞప్తి చేశారు.

## అక్షింతల రాజా కి మాతృ వియోఘం పట్ల సంతాపం.



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 21:--** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సూర్య దేవాలయ నిర్మాణ స్థల దాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి ఆయన అక్షింతల రాజా తల్లి అక్షంతల అలివేలు మంగతాయారు (80) స్వర్గస్తులయ్యారు.
విషయం తెలిసి గోకవరం కి చెందిన పలువురు వ్యాపారస్తులు నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు అలివేలు మంగతాయారు మృతి పట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సూర్యాపేట ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయి బాబా, కోరుమిల్లి అప్పలస్వామి పిల్లంగోరి పాపారావు దోసపాటి సుబ్బారావు తదితరులు అక్షింతల రాజాకు తమ సంతాపాన్ని తెలియపరిచారు.

# డ్రగ్స్ నివారణే లక్ష్యంగా 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాలీ




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచివేసేందుకుగాను మా మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలిసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్ పెట్టే దిశగా కార్యాచరణ చేపట్టారు.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయ్యని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టతామన్నారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డీఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్( టూ టౌన్) శివ గణేష్ , ఇన్స్పెక్టర్( కడియం) వెంకటేశ్వరరావు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొంతమూరు జంగాల కాలనీలో సిసి డ్రైనేజీ పనులకుశంకుస్థాపన



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 21:**రూరల్ మండలం కోలమూరు పంచాయతీ పరిధిలోని కొంతమూరు జంగాల కాలనీ నుండి కళ్యాణ నగర్ వరకు రుడా నిధులు రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. వారితో పాటు రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, సొసైటీ అధ్యక్షులు అడ్డాల శ్రీను, తాడేపల్లి నాగరాజు, ఉండవల్లి బంగార్రాజు, నున్న కృష్ణ, , ఆకుల శ్రీధర్, నాగల శివ, పడాల హతి రామ్, రామారావు, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 21.50 లక్షలతో జాంపేట మార్కెట్ మరమ్మతులకు శ్రీకారం

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఏప్రిల్ 21:** పార్టీలతో సంబంధం లేకుండా నగరాభివృద్ధి కి పని చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 32వ డివిజన్ జాంపేట చేపల మార్కెట్ అభివృద్ధికి రూ. 21, 50లక్షలతో ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32వ వార్డు పరిధిలోని జాం పేట చేపల మార్కెట్ ,బాలయోగి స్ట్రీట్ అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మార్కెట్ స్లాబ్ శిథిలావస్థకు చేరుకుందని, వర్షాకాలంలో స్లాబ్‌లు లీక్ అవుతూ వ్యాపారులకు, వినియోగ దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రూ. 22 లక్షలను కేటాయించి మరమ్మతు పనులు చేపట్టిందన్నారు. బాలయోగి వీధి అభివృద్ధి గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన నివాసితులకు ప్రభుత్వం రూ. 33 లక్షల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ పనులను మంజూరు చేసింద న్నారు. వీటితో పాటు దేవిచౌక్ జాం పేట వద్ద కల్వర్టులు, చిన్న చిన్న డ్రైనేజీ పనుల కోసం మరో రూ. 70 లక్షలను కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు నెలల్లో 32వ వార్డులో మొత్తం రూ.1 కోటి వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జాంపేట మార్కెట్ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోలమూరులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన పురందేశ్వరి, గోరంట్ల





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:** ఆకలి తో ఉన్న పేదవాళ్లకి అన్నం పెట్టాలన్న నందమూరి తారకరామారావు ఆశయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి లతో కలిసి రాజమహేంద్రవరం రూరల్ మండలం లోని కోలమూరులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లో పేదలకు ఆహార పదార్థాలను వడ్డించారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ , ఎన్ టి ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. గత జగన్ హయాంలో పేదలు పడ్డ కష్టాలు అన్ని ఇన్ని కావన్నారు. సుమారు 61 లక్షల రూపాయల వ్యయంతో క్యాంటీన్ నిర్మాణం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిం చిందన్నారు. అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం లభిస్తుందని కాంటీన్ల పర్యవేక్షణ జరుగు తుందన్నారు. అవసరమైన చోట్ల మరిన్ని అన్న క్యాంటీన్ల ప్రారంభిస్తామని తెలిపారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు ముందుకు వచ్చి ఏర్పాట్లు చేసిన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, సొసైటీ అధ్యక్షులు అడ్డాల శ్రీనుకు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని అతిధులను ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, ఉండవల్లి బంగార్రాజు, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, , గోక శ్రీను, నాగల శివ, రామారావు, పాలడుగుల శ్రీనివాస్, సయ్యద్ ఉమర్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ డి ఈ విజయ పార్వతి, మున్సిపల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:**అగ్నిప్రమాదాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా అగ్నిమాపక అవగాహన పరుగు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాల ముగింపు నేపథ్యంలో " ఈ పరుగు ప్రజల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు.తదనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి రోటరీ క్లబ్ చాప్టర్ అధ్యక్షులు తీగల రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొని అగ్నిమాపక సేవల ప్రాధాన్యతను ప్రశంసించారు.వారోత్సవాల సందర్భంగా పాఠశాలలలో నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి బహుమతులు అందజేశారు. డ్వాక్రా మహిళలకు అగ్నిప్రమా దాల నివారణపై అవగాహన కల్పిస్తూ పాంప్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చాప్టర్ అధ్యక్షులు తీగల రాజా , జిల్లా అగ్నిమాపక అధికారి సి.హెచ్. మార్టిన్ లూథర్ కింగ్ , సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్ , అగ్నిమాపక సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

వారం రోజుల పాటు నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో, మహిళలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ విజయవంతంగా ముగిసినట్లు అగ్ని మాపక అధికారులు తెలిపారు.

# భారీ గాలికి నేలకు ఒరిగిన నివాసగృహం...



**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రియల్ 21:** అడ్డతీగల మండలం రాయిపల్లి గ్రామం లో మంగళవారం సాయంత్రం విపరీతమైన గాలి వెయ్యడంతో, అదే గ్రామానికి చెందిన చదల .వెంకటరమణ కు చెందిన తాటి ఆకుల ఇల్లు నేలకొరిగింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో నివసిస్తున్న వారికి ప్రమాదం తప్పింది అని ఊపిరి పీల్చుకున్నారు. కుటుంబ సభ్యులంతా పొలము పనులలో ఉండడంతో, ఈ ప్రమాదం నుండి బయటపడ్డారు. అయితే కుటుంబ యజమాని చదల .వెంకటరమణ మూగ, చెముడు కావడంతో నివసిస్తున్న ఇల్లు కాస్త పడిపోవడంతో ప్రభుత్వం ఇతని ఆదుకోవాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

# డిప్యూటీ సీఎంపవన్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన కూటమి నేతలు.






**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 21.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజులు దర్శించుకున్నారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కలియుగ దైవంగా భావించే ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారిని దర్శించుకుని పవన్ కళ్యాణ్ పదికాలాలు పాటు ఆరోగ్యంగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామి కావాలని కోరుతూ స్వామివారికి మొక్కుకున్నారు. ప్రజా నాయకుడు అయిన పవన్ సాధ్యమైన తొందర్లో కోలుకొని తిరిగి ప్రజల్లోకి రావాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి, జనసేన పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రమట్టి తరలిస్తూ గిరిజన చట్టాలు ఉల్లంఘిస్తే సహించేదిలేదు.



- ★ మట్టి మాఫియా..గిరిజన చట్టాలు ఉల్లంఘిస్తే సహించేదిలేదు...
- ★ మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూ.గో. జిల్లా అధ్యక్షుడు బత్తిన

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 21:-** ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ మట్టి మాఫియా కొనసాగిస్తే సహించేది లేదని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ హెచ్చరించారు.పోలవరం జిల్లా రంప చోడవరం డివిజన్ దేవీపట్నం మండలం లోని ఎర్రమట్టి దందాకు రాజకీయ దళారులు తెర లేపడానికి మంతనాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఇది పూర్తిగా గిరిజన హక్కులకు ఉన్నంగానే కలిగిస్తుందని, గిరిజన చట్టాలను ఉల్లంఘించి మట్టి మాఫియాని కొనసాగిస్తే సహించేది లేదని మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ హెచ్చరించారు.దేవీపట్నం మండలం వేదికగా అక్రమ తవ్వకాలకు తెరలేపుతూ, నిబంధనలను తుంగలో తొక్కి మైదాన ప్రాంతాలకు మట్టిని తరలించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు కీలక వ్యక్తులుగా వ్యవహరిస్తూ వారి కనుసన్నల్లో ఈ దందా నడుస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని.దీనిపై జిల్లా యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అలాగే 1/70 యాక్ట్ తుంగలోకి తొక్కి కొంతమంది అమాయకులు గిరిజనులను అడ్డుపెట్టుకుని గిరిజన హక్కులను కాలరాస్తున్నారని దీనిపై రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ అధికారులను కోరారు.

# జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన తాడేపల్లిగూడెం విద్యార్థులు. ప్రిన్సిపల్ నాగవేణి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 21.** ఈ ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థినులు మార్కులు రీత్యా జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకురాలు పి నాగవేణి ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ విభాగంలో కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసి పరీక్షలు వ్రాసిన జెవిఎల్ నివేదిత968/1000, ఆర్ట్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరం సీఈసీ పరీక్షలు రాసిన మహమ్మద్ అలియా నూర్958/1000 కి సాధించి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అన్నింటిలో కంటే ఎక్కువ మార్కులు సాధించి నట్లు తెలిపారు. అలాగే కళాశాలలో ప్రథమ ద్వితీయ వార్షిక పరీక్షలు రాసినమరి కొంతమంది విద్యార్థులు ఆర్.ఎం.విఅమృత ఫస్ట్ బైపిసి లో జిల్లా ద్వితీయ స్థానం, కే యం ఎన్ సాయిరెడ్డి జిల్లా తృతీయ స్థానం, జి ఈవి నిత్య దేవి నాలుగో స్థానాన్ని సాధించారన్నారు. సెకండ్ ఎంపీసీలో ఎండి అఫియా నూర్ 974/1000 మార్కులతో జిల్లాలో నాలుగో స్థానాన్ని కైవసం చేస్తుందన్నారు. ఉత్తమ మార్కులు సాధించారన్నారు. వృత్తివిద్య కోర్సుల అభ్యసించిన (ఎం ఎల్ టి) ఎస్ లావణ్య 486/500, ఏ శ్రీరామలక్ష్మి 934/1000, బి యశోదకృష్ణ సీనియర్ హెచ్సీసీ 864/1000 బి హేమశ్రీ 439/500 జూనియర్ హెచ్ ఇ సి ఎక్కువ మార్పు సొంతం చేసుకున్నారు. వారందరికీ వారి తల్లిదండ్రుల సమక్షంలో కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించినట్లు ప్రిన్సిపల్ నాగవేణి పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడానికి ప్రధాన కారణం కళాశాల అధ్యాపక బృందమేనని కొనియాడారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు పొందాలని సూచించారు. విద్యార్థి విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలు సాధనగా కష్టించి చదవాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ చదువులో రాణించాలన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారు చదువుకునే విధంగా ప్రోత్సహించాలన్నారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అద్యపకేతర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటి భోజనం ముద్దు-జంక్ ఫుడ్ వద్దు...



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 21.** మండలంలోని కుటూరు సెక్టర్ పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ మల్లిక,సూపర్వైజర్ వనజాక్షి ఆధ్వర్యంలో పోషణ పట్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లిక మాట్లాడుతూ ఇంటి భోజనం ముద్దు,జంక్ ఫుడ్ వద్దని ఆరోగ్యానికి హానికరమని అంగన్వాడి సెంటర్ నందు నిర్వహించిన పోషణ పట్వాడ కార్యక్రమంలో బాలింతలనకు, తల్లిదండ్రులకు,అంగన్వాడి పిల్లలకు తెలిపారు.ఇంటి వద్ద మనం వండుకున్న భోజనమే మనకు ఆరోగ్యమని అన్నారు. బాలింతలకు శ్రీమంతం నిర్వహించారు.బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు.ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్,ఆయాలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని నరసన్న ఆలయంలో పూజలు..





- ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి..
- 101 కొబ్బరికాయలు కొట్టిన మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్..

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో మళ్ళీ ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరుకుంటూ మంగళవారం ఉదయం స్థానిక కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజాలు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్య ప్రాప్తిని కాంక్షిస్తూ స్వామివారి సన్నిధిలో 101 కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆ నరసింహ స్వామిని వేడుకున్నారు.ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ 101 కొబ్బరికాయల మొక్కును చెల్లించడం జరిగింది. స్వామివారి ఆశీస్సులతో ఆయన త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి వస్తారని నమ్ముతున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బదిరెడ్డి దొర, ముని, తెలగం శివరామకృష్ణ, కర్రీ గణేష్, మాజీ సర్పంచ్ కర్రీ సరోజ, రామ తులసి,స్థానిక నాయకులు జనసైనికులు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# పెదాగెద్దాడలో విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:** పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలోని పెదాగెద్దాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.

రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మురళీ గంగాధర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ప్యానెల్ అడ్వకేట్ టి. వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థులకు విద్యాహక్కు చట్టం, బాల బాలికల హక్కులు మరియు విధులపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2, పాఠశాల యాజమాన్యం, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు కె. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశ మహిళలను వంచించిన ప్రతిపక్షాలు





- 2026 జనగణన తర్వాత డీలిమిటేషన్ సుదీర్ఘ ప్రక్రియ
- మహిళ బిల్లు ఆమోదం పొందితే 2029 నాటికే మహిళలకు న్యాయం
- మీడియా సమావేశంలో రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి

**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఏప్రిల్ 21**

మహిళా సాధికారత కు, చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు కు తమకు ఆమోదమే నని అంటూ వచ్చిన ప్రతిపక్షాలు ఇటీవల పార్లమెంట్లో మహిళల రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించడం తో ప్రతిపక్షాలు దేశ మహిళలను వంచించాయని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. స్తానిక బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత 30 40 సంవత్సరాలుగా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజకీయ పార్టీలు భావించినప్పటికీ ఏనాడు కార్యాచరణలోకి తీసుకు రాలేకపోయారన్నారు. ఎట్టకేలకు ప్రధాని మోడీ ధైర్యం చేసి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఇటీవల ఇటీవల పార్లమెంట్లో ప్రవేశ పెడితే ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు ఓడించడం చూస్తే మహిళల సాధికారత పట్ల అవి ఇంతవరకు మొసలి కన్నీరు కారుస్తున్నాయన్నారు. మహిళా బిల్లు 2023లోనే పార్లమెంటులో ఆమోదం పొందిందని, కరోనా ఇతరతర కారణాల రీత్యా మూడు సంవత్సరాల పాటు ఆలస్యమైందని, మళ్లీ 2026 లో ఈ బిల్లును పార్లమెంట్ ప్రవేశపెట్టామన్నారు. జన గణన 20 26లో జరగాల్సి ఉండగా ఆ ప్రకారమైతే ఎంపీ స్థానాలు తగ్గుతాయని, 2029 కి సాధ్యం కాదని మరింత ఆలస్యం అవుతుందన్నారు. దాంతో 2011 జనాభా లెక్కల ప్రకారం బిల్లును డి లిమిటేషన్ బిల్లుతో కలిపామని తెలిపారు. ఈ అంశంపై చర్చించేందుకు దేశంలోని అన్ని రాజకీయ ప్రతిపక్షాలతో సమావేశం ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ హాజరు కాలేదన్నారు. 20 26 జనగణన తర్వాతనే డీ లిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టాలనే అంశాన్ని మహిళా బిల్లులో రాష్ట్రాలకు పెరిగే స్థానాలు సంఖ్య పై సాంకేతికంగా ముడి పెట్టి ప్రతిపక్షాలు ఓడించాయని ఆమె మండిపడ్డారు. డి లిమిటేషన్ మాజీ జడ్జి ఆధ్వర్యంలో ప్రక్రియ సుమారు ఐదారు ఏళ్ల పాటు కొనసాగే సుదీర్ఘ ప్రక్రియని, దాంతో ఇప్పటికే మహిళలకు సమాన అవకాశాలు ఆలస్యం అయినందున త్వరగా కల్పించాలనే ఉద్దేశంతో ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టామని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, ఎంఐఎం ఒవైసీ మహిళా బిల్లులో ఓబీసీలకు, ముస్లిం మైనారిటీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని చేస్తున్న డిమాండు ధర్మబద్ధమే అయినప్పటికీ భారత రాజ్యాంగం లో ఉన్న అధికరణాల రీత్యా సామాజికంగా వెనుకబడిన వర్గాలకే రిజర్వేషన్లు వర్తిస్తాయని అన్నారు. బీసీ వర్గాల కోసం మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని ఆ పార్టీ చరిత్ర దేశ ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించలేదని, మహిళా బిల్లును ఆమోదించ లేదని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ స్థానాలకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్షాల వాదనకు, హోం మంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లులో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికి ప్రతిపక్షాలు తిరస్కరించాయని దీన్ని బట్టి మహిళల సాధికారత పట్ల, మహిళల బిల్లు పట్ల ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని, అర్థమవుతుందని విమర్శించారు. మహిళలకు ప్రతిపక్షాలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఆనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీవిద్య, శ్రీదేవి, హారిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.

- స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభి.



**పెన్ పవర్, ఏప్రిల్ 21.** పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యం, అభివృద్ధి వంటి వాటిలో అందరూ భాగస్వాములు కావాలని స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ద్వారకా తిరుమలలో నూతనంగా ఏర్పాటు చేసిన గోవర్ధన్ గోబర్ గ్యాస్ ప్లాంట్ ను పట్టాభి స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డి గర్ల సువర్ణ రాజుతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టాభి మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో గ్రామీణ అభివృద్ధి, పచ్చదనం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి వాటికి పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో మొదటి అడుగు పడింది అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములయ్యి ప్రభుత్వానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో ఇటువంటి గోబర్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాలు, శక్తి ఉత్పత్తి తో పాటు పర్యావరణానికి ఏ రకమైన ఇబ్బంది కలిగించని వాతావరణం సైతం ఇక్కడ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా అభివృద్ధి వంటి వాటిపై దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు నియోజకవర్గంలోని ఆయా మండలాలుకు చెందిన కూటమినాయకులు పాల్గొన్నారు.

# మండల పాస్టర్స్ ఫెలోషిప్ సేవకుల సంఘ అధ్యక్షునిగా సామ్యూల్ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 21.**

మండల పాస్టర్స్ ఫెలోషిప్ సేవకుల నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. స్థానిక పెద్దగూడెంలోని షాలేం క్రిస్టియన్ అసెంబ్లీ మందిరంలో జరిగిన ఈ ఎన్నికకు సంఘ గౌరవ అధ్యక్షులు పి కృపావరం, బి పరంజ్యోతి, ఎం జె సుధాకర్, డి జక్కయ్య, తానేటి రాజు లు హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల పాస్టర్స్ ఫెలోషిప్ సేవకుల సహవాస సంఘ అధ్యక్షులుగా సిహెచ్ శామ్యూల్ రాజు, ఉపాధ్యక్షులుగా పి. పౌలు, కార్యదర్శిగా పి జాన్ పాల్, సహాయ కార్యదర్శిగా పి జకర్యా, కోశాధికారిగా బి పీటర్ పాల్, సహాయ కోశాధికారిగా దండే డానియల్, ముఖ్య సలహాదారుడుగా డి అబ్రహం లతోపాటు సభ్యులు గా సిస్టర్ షారోన్, సిహెచ్ సుధాకర్, జాన్ బాబు, కే ప్రభాకర్, టి రాజు పి ఆర్ ఓ గా ఈకే భూషణం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంస్థ సభ్యులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాస్టర్ సంఘాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పాస్టర్స్ పాల్గొన్నారు.

# 46 వ డివిజన్‌లో సచివాలయా లకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభోత్సవం




**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఏప్రిల్ 21:** స్థానిక 46వ డివిజన్‌కు చెందిన 85, 86 సచివాలయాలను

రూ. 9,10,000 వ్యయంతో మరమ్మతులు చేపట్టిన సచివాలయాలను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సులభంగా సకాలంలో పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ క్రమంలో బెట్టి కాన్వెంట్ మదర్ థెరిస్సా విగ్రహం పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అల్లరి మూకలు మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళలు, విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పోలీసు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో బీట్ కానిస్టేబుల్‌ను నియమించి నిఘా ఉంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను బలోపేతం చేయాలని త్రీ టౌన్ సీఐకి సూచించారు. మహిళల భద్రత లో నిర్లక్ష్యం సహించబో మని ఆయన స్పష్టం చేశారు. స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు ఆయన వెంట ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# నిస్వార్థసేవే జనసేన లక్ష్యం: ఎమ్మెల్యే బొలిశెట్టి.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 21**: ఎలాంటి పదవులు, ప్రయోజనాలు ఆశించకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేయడమే జనసైనికుల లక్ష్యమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో మంగళవారం బొలిశెట్టి శ్రీనివాస్ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సేవా సమితి సభ్యులను ఆయన అభినందించారు. ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు ముఖ్యమైన ప్రాంతాల్లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు . తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు కలిసిమెలసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాయని, ఆదర్శవంతంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. బస్టాండ్ కోడలిలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మతో ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు ఈ రహదారికి శివాజీ మార్గ అనే నమ్మకం చేస్తామని తెలియజేశారు తాను ఏ పని అభివృద్ధి విషయంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన పురపాలక కమిషనర్ ఏసుబాబు తక్షణమే స్పందించి, సహకరిస్తున్నారని అన్నారు. రాజకీయంగా తాము ఎంత కృషిచేసినా అధికారుల సహకారం ఉంటేనే ముందుకెళ్లగలమని, ఆ విషయంలో పురపాలక, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు బాగా పనిచేస్తున్నారు అన్నారు. నేటి తరానికి దేశభక్తి గురించి అవగాహన కల్పించాలని అన్నారు. కేవలం మార్కులు, ఉద్యోగం, ధన సంపాదనల కే పరిమితం కాకుండా, దేశభక్తి, త్యాగమూర్తుల గురించి తెలియజేయాలన్నారు దేశాన్ని ఏకతాటిపై నడిపించి చత్రపతిగా కీర్తి పొందిన శివాజీ తదితర మహనీయుల దేశభక్తిని,సేవానిరతిని నేటితరం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో,మతి బాబ్జి, లింగం శ్రీనివాస్, మద్దాల నరసింహ, ఒప్పోపుల త్రినాథ్, రావూరి రమేష్, కేశవభట్ల విజయ్, పిడుగు రామ్మోహన్రావు బ్రదర్స్, వీరు, రౌతు సోమరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, రామిశెట్టి సురేష్, మొద్దాల చిన్ని, అనిల్, సిద్ధ వీరన్న, దాగరపు శ్రీను, నల్లగంచి రాంబాబు, రామ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు మద్దిపాటి ధర్మేంద్ర, మద్దిపాటి రవితేజ, ఎరుబండి సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మద్దిపాటి రవితేజ దాతృత్వం వీధిలైట్లకు రూ.15వేలు ఆర్థిక సాయం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 21:**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మద్దిపాటి రవితేజ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఆయన తన సొంత నిధులు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మేరకు ఆయన గ్రామ కార్యదర్శికి స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా వీధిలైటులను రవితేజ అందజేశారు.

రామన్నగూడెం గ్రామంలో నిరుపేదలు నివసించే ప్రాంతంలో వీధి రేట్లు నిమిత్తం ఈ సాయం అందజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఈ ఆర్థిక సహాయం అందించారు. మద్దిపాటి రవితేజ తన సొంత నిధులు పి4లో భాగంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మద్దిపాటి రవితేజ గ్రామానికి చేస్తున్న కృషిని అభినందించారు. యువకులు స్వచ్ఛందంగా తమ గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రజలకు సేవ చేసే విధంగా రాజకీయాలు చేయాలని తెలిపారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకెళ్లాలని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మద్దిపాటి ధర్మేంద్ర, బేతిన గిరిధర్, పసల కొండ, ఎరుబండి సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**కాట్రేనికోన పెన్ పవర్ ఏప్రియల్ 21:**పల్లంకుర్రు లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మంగళవారం ఘనంగా ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) ప్రకారం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడానికి ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే విధంగా ఈ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఇకపై రైతులు తమ ధాన్యాన్ని సరైన ధరకు, పారదర్శకంగా అమ్ముకునే అవకాశాన్ని ఈ కేంద్రం కల్పిస్తుందని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఎటువంటి సందేహాలు లేకుండా, స్వేచ్ఛగా తమ పంటను ఈ కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, ఆకాశం శ్రీనివాస్,పి ఎస్ ఎన్ రాజు, చెల్లి సురేష్, కాశి శ్రీనివాస్, బడుగు పుల్లారావు, ఇసుక పట్ల గోవిందు, ఇసుక పట్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస ప్రాంతాలలో బడిపిలిస్తోంది కార్యక్రమం



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** మండలంలోని వాకలగరువు బుల్లియ్య కాలనీ పాఠశాల ఆవాస ప్రాంతంలో బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరములు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ఐదో తరగతి పాస్ అయిన, కాన్వెంట్లో చదువుతున్న విద్యార్థులను స్థానిక ఉన్నత పాఠశాల తొండవరం నందు జాయిన్ చేయాలని ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని, ఒత్తిడి లేని విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలో నే అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎన్ జిఎస్ గుప్తా, స్థానిక ఉన్నత పాఠశాల తొండవరం ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వరరావు, కెసిహెచ్ ఎన్. గణేష్ గారు, పిటిఐ× టీచర్లు పి. రాజేశ్వరి, జి. రాంబాబు, సిఆర్ ఎం.టి ,లు టి. నాగరాజు .ఎన్. . వెంకటేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పాదయాత్ర



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్య సమస్యతో సర్జరీ చేయించుకున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో మమేకమవ్వాలని కోరుతూ కొణిదెల ఫ్యామిలీ ఇంటి ఇలవేల్పు అయినటువంటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు కొరకు యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి వారి గుడివరకు మంగళవారం జగ్గంపేట జనసేన నాయకులు, అభిమానులు పాదయాత్ర చేశారు. ముందుగా జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, జనసేన కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజు, పుష్కర డీసీ కాకిలేటి బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగూలూరి రామ్ దీపు, సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్, జగ్గంపేట నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్, దేగల విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్, రామిశెట్టి రాజు, సత్తి సోమరాజు, ఆరిగోళ్లు రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు, దోగన్నేశ్వర రావు, మొగిలి వెంకట రమణ, జవ్వది నానీ, మండపాక శ్రీరామ్, ముమ్మన్నా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమలోని చందన స్వరూపుడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశిష్ట అతిథి దర్శనం

చందన స్వరూపుడు వెంకన్నస్వామిని దర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు సతీమణి





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 21:**కోనసీమ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన చందన స్వరూపుడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం ప్రముఖ అతిథి దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సతీమణి విజయ మాధవి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న విజయ మాధవి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల మధ్య స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, ఆమె భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల రద్దీ కూడా గణనీయంగా కనిపించింది.పూజల అనంతరం ఆమె స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సలాది నాగేశ్వరావు, ఆలయ అధికారులు కలిసి విజయ మాధవి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం జరిగిన ఈ సత్కారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

స్థానికంగా తిరుమలతో సమానంగా భావించే ఈ చందన స్వరూపుడి వెంకటేశ్వర స్వామి ఆలయానికి రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. ముఖ్యంగా పర్వదినాలు, ప్రత్యేక సందర్భాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

## కోనసీమ తిరుమలలో భక్తి విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన సంఘటన

బంగారునామం చందన స్వరూపుడికి సమర్పించిన దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 21:**కోనసీమ ప్రాంతంలో తిరుమలగా ఖ్యాతి పొందిన చందన స్వరూపుడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల ఆధ్యాత్మిక నమ్మకాలకు ప్రతీకగా మరోసారి నిలిచింది. సంతాన సాఫల్యం కోసం దేవుడిని ఆశ్రయించే భక్తుల్లో ఈ ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది. అదే విశ్వాసంతో విజయవాడకు చెందిన నిమ్మల శ్రీను--పద్మ దంపతులు స్వామివారిని ఆశ్రయించి, తమ మనోభీష్టాన్ని సాధించుకున్నట్లు భావిస్తూ కృతజ్ఞతార్పణగా ఆలయాన్ని దర్శించారు.

పిల్లలు కలగాలనే ఆకాంక్షతో ఏడువారాల పాటు నియమబద్ధంగా స్వామివారి దర్శనం చేసిన అనంతరం తాము సంతానం పొందినట్లు వారు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న దంపతులు, 8.38 గ్రాముల బంగారు నామాన్ని స్వామివారికి విరాళంగా సమర్పించడం ద్వారా తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, వారి భక్తిని ప్రశంసిస్తూ స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందించారు.స్థానిక భక్తుల ప్రకారం, చందన స్వరూపుడి వెంకటేశ్వర స్వామి ఆలయం సంతాన ప్రాప్తి కోసం ప్రార్థించే వారికి విశేషమైన ఆధ్యాత్మిక ధైర్యాన్ని కలిగిస్తుందని చెబుతున్నారు. ఈ సంఘటనతో భక్తుల్లో విశ్వాసం మరింత బలపడటమే కాకుండా, ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్లో తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పాల్గొని పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో గత రెండు సంవత్సరాలుగా నిరుపేదలకు భోజనం అందిస్తున్నానని తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంలో లభించే ఆనందం ఏ ఇతర పనిలో లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాహల్‌తో డేటింగ్ పుకార్లు ఫేక్.. కోహ్లీ లాంటి అబ్బాయి కావాలన్న యాంకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో బిగ్ బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కలిసి ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో, వీరిద్దరు డేటింగ్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరుగా ఊపందుకుంది. ఈ తప్పుడు ప్రచారంపై షెఫాలీ బగ్గా సోషల్ మీడియాలో తనపై వస్తున్న డేటింగ్ వార్తలపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా క్రికెటర్లతో తనని ముడిపెడుతూ వస్తున్న గాసిప్స్ పై తీవ్రంగా మండిపడింది. ప్రజల ఆలోచనా విధానం మరీ చిన్నదిగా ఉంది. ఒక డిన్నర్‌కు వెళ్తే అది డేటింగ్ అని ఎలా అనుకుంటారు? ఇలాంటి చిన్నచూపుతో నేను విసిగిపోయాను.. వాస్తవం ఏంటో నాకు, నా ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది.

### నా వ్యక్తిగత జీవితం వేరు!:

క్రికెటర్లతో రిలేషన్‌షిప్‌పై ఆమెకు స్పష్టమైన అభిప్రాయం ఉంది. ఇది నా వృత్తి (ౄతీశీటవంంఱశీఅ).. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు.. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన లేదని షెఫాలీ బగ్గా తేల్చి చెప్పింది.

### కోహ్లీ లాంటి 'పర్ఫెక్ట్ పార్ట్నర్' కావాలి!:

తనకు కాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరిస్తూ, విరాట్ కోహ్లీ – అనుష్క శర్మ జంటను ఉదాహరణగా చూపించారు. విరాట్ ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ఆ అంకితభావం, ఆరాధన తనకు ఇష్టమని ఆమె పేర్కొన్నారు. తన భాగస్వామి తనతో ఉన్నప్పుడు పూర్తిగా తనకే సమయం కేటాయించాలని, తనపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలని ఆకాంక్షించింది. లగ్జరీల కంటే ప్రేమించే మనసు, తనను కేర్ చేసే గుణం ఉంటే చాలని షెఫాలీ బగ్గా వెల్లడించింది.

### కెరీర్‌పైనే ఫోకస్!:

ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే తన కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు షెఫాలీ బగ్గా వెల్లడించారు. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక లీగ్స్‌లో యాంకర్‌గా రాణిస్తున్న షెఫాలీ, త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

# ఐపీఎల్ తర్వాత టీమిండియా బిజీ షెడ్యూల్.. బీసీసీఐ తీరుపై గంభీర్, గిల్ అసంతృప్తి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ ఫైనల్ మే 31వ తేదీతో ముగియనుంది. అనంతరం భారత జట్టు వరుస సిరీస్ లతో బిజిబిజీగా ఉండనుంది. తీరిక లేకుండా మ్యాచ్ ల షెడ్యూల్ రూపొందించడంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బీసీసీఐ (భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు)పై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. జూన్ 6 నుంచి -10 మధ్య ముల్లాన్ పూర్ లో భారత్, అఫ్గానిస్థాన్ మధ్య టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లతో ఎలాంటి సంబంధం లేదు. దీంతో అగ్రశ్రేణి ప్లేయర్స్ కి రెస్ట్ ఇచ్చి యంగ్ క్రికెటర్స్ ని బరిలోకి దింపాలని టీమిండియా మేనేజ్మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. జస్ ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా లాంటి సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఫస్ట్-క్లాస్ క్రికెట్ లో ఆకట్టుకున్న గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్, ఆకిబ్ నబీ, దేవదత్ పడిక్కల్ వంటి ప్లేయర్స్ ని అఫ్గానిస్థాన్ తో టెస్టు మ్యాచుకి సెలక్ట్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు బీసీసీఐ అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఐపీఎల్ 2026 ముగియగానే టీమిండియా వరుస సిరీస్ లతో తీరిక లేకుండా క్రికెట్ ఆడనుంది. జూన్ మాసంలో అఫ్గానిస్థాన్ తో టెస్టు మ్యాచ్, మూడు వన్డేలని ఆడబోతుంది. తర్వాత రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ టూర్ కి వెళ్లనుంది. ఇక జులై నెలలో ఇంగ్లాండ్ గడ్డపై పర్యటించి ఆతిథ్య జట్టుతో ఐదు వన్డేలు, 3 టీ20 మ్యాచుల్లో తలపడనుంది. అలాగే జులై 23వ తేదీ నుంచి జింబాబ్వే, టీమిండియా మధ్య మూడు టీ20ల సిరీస్ స్టార్ట్ కానుంది. దీంతో వరుస సిరీస్ లతో ఆటగాళ్లు తీవ్రంగా ఇబ్బంది పడతాడంతో పాటు జట్టులో గాయాల బెడద పెరిగే ఛాన్స్ ఉందని కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్ పేర్కొన్నట్లు తెలుస్తుంది.

# సొంతగడ్డపై సన్ రైజర్స్ హ్యాట్రిక్... ఢిల్లీపై అద్భుత విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సొంత మైదానం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ పరుగుల సునామీ సృష్టించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ అజేయ, విధ్వంసకర శతకంతో కదం తొక్కడంతో, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. సొంతగడ్డపై సన్‌రైజర్స్ కు ఇది వరుసగా మూడో విజయం. ఈ విజయంతో ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు వేయడమే కాకుండా, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, హైదరాబాద్ బ్యాటింగ్ ప్రదర్శన విధ్వంసక రీతిలో సాగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రత్యర్థి బౌలింగ్ ను ఊచకోత కోశాడు. కేవలం 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో ఢిల్లీ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (37), ఇషాన్ కిషన్ (25) వేగంగా ఆడగా, చివరిలో హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడినప్పటికీ, క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో లక్ష్యానికి దూరంగా నిలిచిపోయింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57), సమీర్ రిజ్వీ (41), కేఎల్ రాహుల్ (37) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా సన్‌రైజర్స్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. యువ పేసర్ ఎషాన్ మలింగ తన పదునైన బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. కీలకమైన డేవిడ్ మిల్లర్ (0), ట్రిస్టన్ స్టబ్స్ (27) సహా మొత్తం 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. మరోవైపు, యువ స్పిన్నర్ హర్ష్ దూబే తన మాయాజాలంతో ఆకట్టుకున్నాడు. కేవలం 2 ఓవర్లు బౌలింగ్ చేసి 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి ఢిల్లీ ఓటమిని ఖాయం చేశాడు. దీంతో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులకే పరిమితమైంది. ఈ గెలుపుతో సన్‌రైజర్స్ 7 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించడం ఆరెంజ్ ఆర్మీ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?

ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?..దీనికి డిసెంబర్ సాక్ష్యంగా నిలవబోతోందా? అంటే ట్రేడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే...పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ పీరియాడిక్ వార్ డ్రామా -ఫౌజీ-. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఇమాన్వి



డెనిమ్ లుక్‌లో డెనిమ్‌లో అప్రయత్నంగా స్టైల్‌తో స్టన్‌లు చేసిన ప్రకృతి పావని





కథానాయికగా పరిచయం అవుతుండగా కీలక పాత్రల్లో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భాను చందర్, రాహుల్ రవీంద్రన్, చైత్ర జె అచర్, ప్రవీణ్ దాచారం నటిస్తున్నారు. 1932 నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ వార్ డ్రామా ఇది. ఇందులో ప్రభాస్ ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. దేశ భక్తి ప్రధానంగా సాగే రొమాంటిక్ వార్ యాక్షన్ డ్రామాగా దీన్ని ఓ ఫీల్ గుడ్ స్టోరీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సుదీప్ చటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. భారీ క్యాన్వాస్‌పై మునుపెన్నడూ చూడని వార్ ఎక్స్ పీరియన్స్‌ని ఈ సినిమాతో అందించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. -సీతారామం- వంటి వార్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీని అందించిన టాలీవుడ్ మణిరత్నం అంటూ ప్రశంసలు అందుకున్న హను రాఘవపూడి ఈ మూవీని కూడా అంతకు మించిన స్థాయిలో తెరపై ఆవిష్కరిస్తున్నారు. ముందు ఈ సినిమాని ఆగస్టు 15న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ డిసెంబర్‌కే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. అదే నిజమైతే షారుక్ ఖాన్ -కింగ్-కు భారీ ఝలక్ తప్పదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. షారుక్ ఖాన్ నటిస్తున్న యాక్షన్ డ్రామా -కింగ్-. సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని డిసెంబర్ 24న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడం షారుక్‌కు చాలా అవసరం. అయితే ఇదే సమయంలో ప్రభాస్ -ఫౌజీ- రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. -ధురంధర్ 2- తరువాత సెంటిమెంట్‌లు పతాక స్థాయికి చేరడం, భారతీయుల భావోద్వేగాలకు ప్రధాన ప్రియారిటీ ఇచ్చే అవకాశం ఉండటంతో -కింగ్-కు భారీ ఝలక్ తగిలే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. గతంలో షారుక్ -డంకీ- టైమ్‌లో ప్రభాస్ సలార్-తో బరిలోకి దిగి విక్టరీని సాధించడం తెలిసిందే. ఈ దఫా మళ్లీ షారుక్, ప్రభాస్‌ల మధ్య ఆసక్తికరమైన పోటీ ఏర్పడే అవకాశం ఉందని, ఈ పోటీలో -ఫౌజీ-తో ప్రభాస్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ని దక్కించుకుని షారుక్‌ని వెనక్కి నెట్టి ఇండియన్ సినిమా కింగ్‌గా నిలిచే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలతో పాటు సినీ విమర్శకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ప్రభాస్ ఇండియన్ బాక్సాఫీస్ -కింగ్-గా నిలవడం లాంఛనమే.



ధనశ్రీ వర్మ గ్రేస్‌ని మినిమల్ ఇంకా స్ట్రైకింగ్ స్టైల్‌తో పునర్నిర్వచించారు

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965